A అడల్ట్స్ ఓన్లీ!

మల్లెపూల సువాసన గు బీల గుబాళింపుతో పరిహాసాలు ఆడుత ది. సహజమైన పరిమళాల ముందు అగరవత్తుల వాసనలు చిన్నబోతున్నాయి.

వందన, దిలీప్‌ల మొదటి రా కోసం గది అంతా అద్భుతంగా అలంకరించ ంది.

డబుల్‌కాట్ మంచం అయితే గదికే లెట్. అది డబుల్‌కాట్‌లా లేదు. మెత్తటి ఎర్ర గులాబీల పరుపుమీద తెల్లని ల్లెపూల దుప్పటి పరిచినట్టుంది.

అలంకరణ పూర్తి అయిన తరువాత ఒ రి గది అంతా పరిశీలించి ''ఏవిటో మా కాలంలో ఇటువంటి ఏర్పాట్లు వున్నా ? లేనంత మాత్రాన మా మొదటి రాత్రులు ఆగిపోయాయా...?'' అంది వం మేనత్త వర్ధనమ్మ.

నిజానికి అలంకరణ అంతా చేసింది వం ఫ్రెండ్స్. హడావుడి మాత్రం వర్ధనమ్మగారిదే.

పెళ్ళి పంతులుగారు పెట్టిన ముహూ వేళకు వందనను గదిలోకి పంపించారు పెళ్ళి ముత్తైదువలు.

ఎందుకోగాని గదిలోకి అడుగుపెడు ంటే వందన గుండెలు దడదడలాడాయి. ముచ్చెమటలు పడుతున్నాయి. చే ోని పాలగ్లాసును మంచం ప్రక్కనే వున్న టీపాయ్ మీద పెట్టింది. అలా అని పె కొడుకు దిలీప్ పెద్ద పెద్ద మీసాలతో పహిల్వాన్‌లా ఉంటాడనుకోనేరు...

సమమైన శరీరంతో, మగాళ్ళు కూడా ముద్దుపెట్టుకొనేటంత తెల్లగా, సుకుమారంగా, అందంగా వుంటాడు.

వందన లోపలకు అడుగుపెట్టేసరికి దిలీప్ మంచం దగ్గర కాకుండా కిటికీ రెక్కలు తెరిచి ఆరుబయట పుచ్చవెన్నెల కురిపిస్తున్న చంద్రుడిని గమనిస్తున్నాడు.

వందనకు సిగ్గు, మొహమాటం, అడ్డం వచ్చి పాలు చల్లారిపోతున్నప్పటికీ పాలగ్లాసును అలాగే టీపాయ్ మీద వుంచేసింది. నెమ్మదిగా మంచానికి ఒక మూల, పరుపుమీద పరిచిన పూలను ఒక ప్రక్కకు జరిపి కూర్చుంది.

మనసంతా గందరగోళం. ప్రశాంతమైన సరస్సులో పెద్ద బండరాయి పడేసి కల్లోలం సృష్టించినట్లుగా మనసులో భరించలేని బాధ. ఆలోచనల సుడిగుండాలు. క్షణాలు గడిచేకొద్దీ నెమ్మది నెమ్మదిగా తనకు తెలియకుండానే గతంలోకి జారిపోయింది.

★★★

''భాస్కర్! ఇంటికి వెళ్ళిపోదాం. ఇప్పటికే చాలా ఆలస్యం అయిపోయింది. సన్‌డే స్పెషల్ క్లాసులని చెప్పడం, చదువును మాస్టార్లకే వదిలేసి ప్రేమ, గీమా అంటూ మనం ఇలా పిక్‌నిక్‌లకు రావడం. నాకంతగా ఇష్టం వుండదు. నువ్వేమో చెప్పినమాట వినవు'' బుంగమూతి పెడుతూ అంది వందన.

''ఏం చేయను వందనా! నిన్ను చూడందే, నీతో రోజుకొక్కసారయినా మాట్లాడందే నేను వుండలేను. అయినా మనం ఏవీ హద్దులు మీరుతున్నామా. ఏదో మూడు రోజులు బ్రతిమిలాడితే కోటాలో పంచదార లాగ ఒక ముద్దు. అది కూడా తృప్తిగా పెట్టుకోనివ్వవు. అదిగదిగో ఎవరో వచ్చేస్తున్నారు, ఇదిగిదిగో

# తప్పెవ ది?

–యడ్ల సత్యనారాయణ



ఎవరో చూసేస్తున్నారు అంటావు. అసలు పెట్టుకోనివ్వకుండా ఉన్నా ఫరవాలేదు. సగం ముద్దు ఎంత బాధ పెడుతుందో తెలుసా'' ఆటపట్టిస్తూ అన్నాడు భాస్కర్.

''ఇలాంటి అల్లరి మాటలతోనే నన్ను మభ్యపెట్టి నీ పనులు నువ్వు చేసేస్తావు. కబుర్లు వెళుతూ చెప్పుకుందాం. పైన క్లైమేట్ కూడా బాగోలేదు. వర్షం రాకముందే ఇంటికి చేరిపోవాలి పద పద'' అన్నది వందన.

''ఓకే మేడమ్'' అంటూ బైక్‌స్టార్ట్ చేసి, వందన వెనుక కూర్చున్న తరువాత ముందుకు పోనిచ్చాడు భాస్కర్.

**నిలబడ్డానికి ఓపిక లేని వాళ్ళల్లా ప్రక్కనే ఎండుగడ్డి వైపు వాలిపోయారు ఇద్దరు. మెత్తగా వున్న (గ)డ్డిలో దూరిపోయిన తరువాత గాని చలిబాధ తప్పినట్లు అనిపించలేదు వందనకు. బయట చెలరేగుతున్న తుపాను ఇద్దరి శరీరాలలోను చోటుచేసుకుంది. తనలోకి ప్రవేశిస్తున్న భాస్కర్‌కి మరింత ఆర్తిగా దగ్గరవసాగింది వందన.**

సిటీ లిమిట్స్‌లోకి ప్రవేశించకుండానే ఆకాశం బాగా మేఘావృతం అయింది. సన్నగా తుంపర ప్రారంభమయింది.

''భాస్కర్! తడిచిపోతాం. ఏదైనా షెల్టర్ చూసి ఆపు'' అంది వందన.

బైక్ ఇంకా అవుట్ ఆఫ్ సిటీలో వుండడం వలన బిల్డింగ్స్ ఏవీ కనబడడం లేదు. వర్షం పెద్దదయింది. క్షణంలో శరీరంలో సగభాగాన్ని తడిపేసింది. ఆలస్యం చేయకుండా భాస్కర్, ఎదురుగా రోడ్డుప్రక్కన పాక కనపడితే, తిన్నగా బైక్‌ని అందులోకి పోనిచ్చాడు.

నెలకు ఒకసారి అయినా ఇలా సిటీలిమిట్స్ ద ... వచ్చేసి ఒంటరిగా కొంతసేపు మాట్లాడుకొని వెళ్ళడం వందన భాస్కర్‌ల అలవ ... .

పాకలో ఎవరూ లేరు. బహుశా ఆవులు గేదెలు కట్టడానికి వుపయోగిస్తున్నట్లు న్నారు. ఒక మూల ఎండుగడ్డి మేటు వేసి వుంది. సాయంత్రం నాలుగు గంటల సమయం కావడం వలన బహుశా మేతకు వెళ్ళిన పశువులు వచ్చి వుండవు. మబ్బులు బాగా కమ్ముకోవడం వలన చీకట్లు అలుముకున్నాయి. వర్షం కుంభవృష్టిగా మారింది. చల్లటిగాలి రివ్వుమని వీస్తోంది. తడిసిన దుస్తుల్లో వందన చలికి వణుకుతూ వుంది. తడిసిన చీర వంటికి అతుక్కుపోయి లోపలి అందాలను బహిర్గత పరుస్తోంది. భాస్కర్ చూపులు ఆ అందాలను తడిమేస్తుంటే సిగ్గుతో వందన కళ్ళు వాలిపోతున్నాయి. బుగ్గలు ఎరుపెక్కుతున్నాయి. ఎదపైనున్న చలి గుండెలోకి పాక్కుపోయి వెచ్చదనం కోసం వెతుకుతోంది.

వందన స్ట్రిక్టు విషయం తెలిసిందే కాబట్టి భాస్కర్ చూపులకే తప్ప చేతల్లోకి దిగలేదు.

గాలి హోరు పెరిగింది. తుఫానులా వర్షం తాకిడి పెరిగిపోయింది. హఠాత్తుగా పాకలోని ఒక మూల భాగం పెద్ద శబ్దం చేస్తూ నేలకు ఒరిగిపోయింది. పాక కూలిపోతుందన్న భయంతో వందన చిన్న కేక వేసి భాస్కర్‌ని హత్తుకుపోయింది.

భాస్కర్‌కి కూడా నిజంగానే భయం వేసింది. హత్తుకుపోయిన వందనను పొదివి పట్టుకుని గుండెలకు అదుముకున్నాడు.

పాకలో కొంతభాగం మాత్రమే కూలింది, మిగతా భాగం బాగానే వుందన్న విషయం చాలా సేపటికి గాని తెలియలేదు వందన భాస్కర్‌లకు.

భాస్కర్ చేతులు వందన వీపుని స్పృశిస్తూ అప్పుడప్పుడు క్రిందకు జారి మరల పైకి వస్తున్నాయి. పేరుకు

## ఇదిగో... కొన్ని సీక్రెట్ నిజాలు



హస్తప్రయోగం గురించి మాట్లాడితేనే చాలామంది అసహ్యించుకుంటారు. హస్తప్రయోగం గురించి రిసెర్చ్ చేస్తే ఏం తెలిసిందో చదవండి.

★ స్త్రీలు, పురుషులు, యువకులు, వృద్ధులు అనే భేదం లేకుండా మానవ నాగరికతా ప్రారంభం నుంచే మనుష్యులు అన్ని కల్చర్స్ నాగరికతల్లో హస్తప్రయోగం చేసుకుంటూ వచ్చారు.

★ ఓ సర్వే ప్రకారం 20 సంవత్సరాలలోపున్న యువతీ యువకుల్లో 33 శాతం యువతులు, 92 శాతం యువకులు తన సెక్సువల్ టెన్షన్ తగ్గించుకునేందుకు హస్తప్రయోగం చేసుకుంటున్నారు.

★ 20 నుంచి 50 ఏళ్ల స్త్రీ పురుషుల్లో 58 శాతం స్త్రీలు, 78 శాతం పురుషులు హస్తప్రయోగం చేసుకుంటున్నారు.

★ 70 శాతం వివాహిత పురుషులు 68 శాతం వివాహిత స్త్రీలు హస్తప్రయోగం చేసుకుంటున్నారని తెలిసింది.

★ హస్తప్రయోగం లేదా మాస్ట(ర్బే)షన్ అనేది లాటిన్ పదం (నుం)చి వచ్చింది. మాస్టర్‌బేషన్ (అం)టే చేతితో సంతృప్తి చెందడం అని అర్థం.

★ హస్తప్రయోగం వల్ల అంధత్వం, బుద్ధి మాంద్యం, వంధ్యత్వం కలుగుతుందని గతంలో భావించేవాళ్లు అయితే నేటి పరిశోధకులు హస్తప్రయోగం వ్యక్తికీ, సమాజానికీ ఆరోగ్యకరం అంటున్నారు.

★ హస్తప్రయోగం కారణంగా టెన్షన్స్, డిప్రెషన్స్, నిద్రలేమి దూరమౌతుంది. శారీరకంగా మంచి రిలీఫ్ దొరుకుతుంది.

★ కొన్ని సందర్భాల్లో భార్యాభర్తలు కలిసి హస్తప్రయోగం చేసుకోవటం వల్ల ఇద్దరికీ భావప్రాప్తి గురించి అవగాహన కలుగుతుంది.

★ హస్తప్రయోగం వల్ల కొన్ని శారీరక రుగ్మతలు తాత్కాలికంగా దూరం కావచ్చు. మంచి నిద్రను ఇచ్చే సెడెటివ్.

★ హస్తప్రయోగం ఆదరాబాదరాగా కాకుండా ప్రశాంతంగా పది నుంచి పదిహేను నిమిషాల టైం తీసుకుని చేసుకుంటే మానసికంగా, శారీరకంగా మంచి రిలాక్సేషన్ లభిస్తుందంటున్నారు పరిశోధకులు.

**-ఆదెళ్ల**

పాకే తప్ప లోపల కూడా కొద్దిపాటి వర్షం పడు నే వుంది.

తమకు తెలియకుండానే ఒకరి శరీర భా లను ఒకరు స్పృశిస్తున్నారు. ఈసారి పూర్తి ముద్దు పెట్టుకుంటుంటే వందన స్థ చెప్పలేదు. మధ్య మధ్యలో ఊపిరి తీసుకుంటూ కింద పెదవిని ఆస్వాది ంటే భాస్కర్‌కి సహకరిస్తూ వుండిపోయింది.

మరి కొంతసేపటికి నిలబడ్డానికి ఓపిక లేని ళ్ళల్లా ప్రక్కనే ఎండుగడ్డి వైపు వాలిపోయారు ఇద్దరు. మెత్తగా వున్న గడ్డిలో ద రిపోయిన తరువాత గాని చలి బాధ తప్పినట్లు అనిపించలేదు వందనకు. బయ చెలరేగుతున్న తుపాను ఇద్దరి శరీరాలలోను చోటుచేసుకుంది. తనలోకి ప్రవేశి న్న భాస్కర్‌కి మరింత ఆర్తిగా దగ్గరవసాగింది వందన. చలికి బిగుసుకుపోయి వందనలోని ప్రతి నరాన్ని తన ఊపిరితో, వేడి కదలికతో సరిచేసాడు భాస్కర్. లికైన శరీరాలతో, తప్పు చేసా మన్న భావనతో బరువెక్కిన హృదయాలతో ఇ చేరుకున్నారు ఇద్దరు ఆ తరు వాత.

★★★

కిటికీ రెక్క కదిలిన చప్పుడయితే గతంలో బయటకు వచ్చింది వందన.

వయసు వేడిలో జరిగిపోయిన ఆ తప్పు అం తేలికగా వదలలేదు వందనని. నెల తప్పింది. భాస్కర్‌కి ఆ విషయం చెప్పగానే భూకంపం వచ్చినట్లు అదిరిపో యాడు. కులాలు వేరు, మతాలు వేరు మనవి. తల్లిదండ్రులను ఒప్పించడానికి తగినంత సమయం కావాలి. అంతేకాదు చదువు గాడా పూర్తికాలేదు. ఉద్యోగం లేదు, సద్యోగం లేదు.

పెళ్ళి చేసుకుని పిల్లలను కని ఆ ఊబిలో పోయి నా భవిష్యత్తును పాడు చేసుకోలేను. అయినా చేసిన తప్పులో నీకూ భాగం వుంది. ముద్దు కూడా పెట్టుకోడానికి ఒప్పుకోనిదానివి నిన్ను నువ్వు పూర్తిగా అర్పించుకున్నావంటే అదంతా నా తప్పే అన్నట్లు నన్ను దోషిగా నిలబె డం న్యాయం కాదు అని విసు రుగా అక్కడి నుండి వెళ్ళిపోయాడు. అంతేకా రెండురోజుల్లో హాస్టల్ ఖాళీ చేసి వెళ్ళిపోయాడు కూడా.

ఈ సంఘటన జరిగిన రెండురోజుల్లోనే వ న అదృష్టమనాలో, దురదృష్ట మనే చెప్పుకోవాలో వందన తండ్రిగారు ఓ పెళ్ళి సంబంధం తీసుకువచ్చారు.

పెళ్ళికొడుకు దిలీప్. వందనకైతే లాంఛన యంగా పెళ్ళి చూపులు జరిగా యిగాని రాత్రిళ్ళు నిద్రపడితే ఒట్టు. ఎటూ ప్పుకోలేని సందిగ్ధ. ఆలోచించి ఆలోచించి తల బద్దలైపోతుందేమో అనిపించిం వందనకు.

పెళ్ళి అయిన తరువాత భర్త అనుమతితో ర్షన్ చేయించుకోవచ్చు. లేదా బిడ్డను కనినా కనవచ్చు. తొందరగా కాన్పు అ న కేసులు ఎన్నిలేవు. తన సమ స్యను పెళ్ళి చేసుకోకుండా ఉండి పరిష్కరించ కన్నా పెళ్ళి చేసుకుని పరిష్క రించడం తేలిక అనిపించింది. ఆ సందిగ్ధంలోనే దన వివాహం జరిగిపోయింది.

కాని అందరినోటా పెళ్ళికొడుకు దిలీప్ చితనం విన్న తరువాత అటు వంటి వ్యక్తిని మోసం చేయడం అన్యాయం అనే మానసిక వ్యధ మొద లయింది. పురుగుల్లా మెదడును దొలిచేస్తున్న ఆలోచనలకు అడ్డువేసి ఏమైతే అయింది జరిగిన విషయం మొదటి రాత్రి దిలీప్‌కి చెప్పేయాలనే నిర్ణయించుకుంది వందన. జరిగిన పొరబాటుకు క్షమాపణ అడుగు తాను. మంచితనంతో నన్ను మన్నిస్తే సరేసరి, లేకుంటే నా ఖర్మ ఎలా వుంటే అలా జరుగుతుంది అని అను కుంది వందన.

★★★

కిటికీ తలుపు పట్టుకుని బయటపడుతున్న వెన్నెలను అప్పటిదాకా చూస్తూ నిలబడ్డ దిలీప్ మౌనంగా కదిలి బెడ్ దగ్గరకు వచ్చాడు.

వందనకు తనకు తెలియకుండానే బి.పి. రెయిజ్ అయింది. జారిపోతున్న ధైర్యాన్ని కూడగట్టుకుని అసలు విషయం చెప్పేయాలని అనుకుంది మరల.

మొదటి రాత్రి పాలగ్లాసు అందివ్వాలన్న సంగతి మర్చిపోయి దిలీప్ పాదా లను కన్నీళ్ళతో అభిషేకించింది. దిలీప్ కంగారుపడుతూ వందనను భుజాలు పట్టుకుని పైకి లేపి బెడ్ మీద కూర్చోబెట్టాడు.

ఇంక ఆలస్యం చేయకూడదనుకొని జరిగినదంతా క్లుప్తంగా వివరించి ''నేను చేసింది తప్పే. ఒకవేళ మీరు నన్ను వదిలేయదలుచుకుంటే కొన్ని నెలలు ఆగండి. నా కడుపులో మోస్తున్న ఈ పాపాన్ని అబార్షన్ పేరుతో కడిగేసుకుంటాను. కాని మా అమ్మావాళ్ళు అనుభవిస్తున్న పెళ్ళి ఆనందాన్ని ఇప్పుడే తుడిచేయకండి. కూతురు పెళ్ళి చేసామన్న తృప్తిని కొన్నాళ్ళు అయినా వాళ్ళకు మిగల్చండి. లేక పోతే వాళ్ళ గుండెలు ముక్కలయిపోతాయి. నన్ను భార్యగా స్వీకరించమని అడ గడం లేదు. నేను చేసిన తప్పుకు నాకు నేనే శిక్ష విధించుకుంటాను'' కళ్ళ వెంబడి అశ్రుధారలు కురిపిస్తూ అంది వందన.

ఆ మాటలు సాంతం విన్న దిలీప్‌లో ఎటువంటి విచారమూ కనపడలేదు. పైగా ఆ కళ్ళల్లో ఏదో మెరుపు.

ఈసారి ఆశ్చర్యపోవడం వందన వంతు అయింది.

''వందనా! నువు చేసిన తప్పును క్షమించే అర్హత నాకు లేదు. ఎందుకంటే సరిదిద్దుకోలేని తప్పు నాలో వుంది. అసలు పెళ్ళంటూ చేసుకోకూడదని, చేసు కుని ఓ అమాయకురాలి జీవితం పాడు చేయకూడదని ఎంతగానో ప్రయత్నిం చాను. నాలోని లోపాన్ని తెలియక నా తల్లిదండ్రులు నేను పెళ్ళి చేసుకునే దాకా వదలలేదు. ముందుగానే క్షమాపణలు తెలుపుతూ నీకీ విషయం తెలియచేస్తు న్నాను. నేను సంసారానికి పనికిరాను.'' కన్నీళ్ళు బుగ్గలమీద జారిపోతుంటే గద్గద కంఠంతో అన్నాడు దిలీప్.


ఆ ఆఖరిమాట పెదవుల మీద నుండి కాదు, గుండెలోతుల్లో నుంచి ఏళ్ళ తర బడి పేరుకుపోయిన బాధను బద్దలు చేసుకుంటూ వచ్చిందన్న విషయం దిలీప్ ముఖం చూస్తూనే గ్రహించింది వందన.

ఆ తరువాత చాలా సేపు భరించలేని నిశ్శబ్దం చోటు చేసుకుంది ఆ గదిలో. ఇద్దరి గుండెల్లోనూ ఒకే శృతి. విధి ఎంత దారుణంగా మనుషులతో ఆడుకుం టుంది. మరెంతో విచిత్రంగా మనుషులను కలుపుతుంది.

దిలీప్, వందన చెరోప్రక్క ముఖం పెట్టుకుని ప్రక్కపై వాలిపోయారు. ఆలో చనలతో వేడెక్కిన మెదడులకు పరాకాష్ఠ అదేనేమో. మొద్దుబారిపోయాయి.

తన కడుపులోని పాపకు ఓ తండ్రి దొరికాడు. సమస్య తీరిపోయింది. అయి నప్పటికీ మనసు వందన ప్రమేయం లేకుండా రోదిస్తోంది.

తాను సంసారానికి పనికిరాడన్న రహస్యం రహస్యంగానే దాచే అవకాశం దొరికింది. వందన గర్భంలోని పాపకు తాను తండ్రిగా చెప్పుకో వచ్చు. అయినప్పటికీ దిలీప్ మనసు మూగగా రోదిస్తోంది.




పాలగ్లాసులోని పాలు చప్పగా చల్లారిపోయాయి. పుచ్చపువ్వెన్నెల కాస్తా చంద్రుడు మబ్బులచాటుకు పోగానే అదృశ్యమయింది. ఆ కొత్త జంట కన్నీళ్ళను తలగడలు మాత్రం నిశ్శబ్దంగా భరిస్తున్నాయి.